



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 06 నవంబర్ 2025


## నిబంధనలకు విరుద్ధంగా..

# సీసాల గోదాములు ?



రోడ్లపై సీసాల ముక్కలు ప్రమాదాలకు కారణం

వ్యవసాయ భూములపై గోదాముల ఏర్పాటు అధికారులు మౌనం ఎందుకు?

చిన్నపిల్లలతో పని కార్మికుల భద్రత ప్రశ్నార్థకం




**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్లేపల్లి, గొల్లపల్లి గ్రామాల శివారుల్లో గత కొన్ని సంవత్సరాలుగా పెద్దఎత్తున సీసాల గోదాములు ఏర్పాటయ్యాయి. సమాచారం ప్రకారం సుమారు 12 వరకు పెద్ద పెద్ద గోదాములు బీర్ పరిశ్రమల చుట్టుపక్కల ప్రాంతాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి.

ఈ గోదాములు ఏర్పాటు చేసిన భూములు మొదట వ్యవసాయ భూములే అయినప్పటికీ, అవి వ్యవసాయేతర భూములుగా మార్చుకున్నారా లేదా అన్నది స్పష్టత లేదు. గ్రామపంచాయతీ అధికారులను అడిగినప్పటికీ వారు సమాధానం ఇవ్వడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పన్నులు కడుతున్నారా లేదా? అధికారులు చెక్ చేయాలి

గ్రామపంచాయతీలకు ఈ గోదాములు పన్నులు చెల్లిస్తున్నాయా లేదా అనే సందేహం నెలకొంది. చుట్టుపక్కల ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారం కొంతమంది నిర్వాహకులు హైదరాబాద్ ప్రాంతానికి చెందిన పెద్దలు, రాజకీయ పలుకుబడితో గోదాములను నడుపుతున్నారట.

రోడ్లపై సీసాల ముక్కలు ప్రమాదాల వరద

ఈ గోదాములకు లారీల ద్వారా కాళీ సీసాలు తెస్తున్నారు. వాహనాలు మల్లేపల్లి గొల్లపల్లి ప్రధాన రహదారిపై ఇరువైపులా పార్క్ చేయడం వల్ల రహదారి రాకపోకలు తీవ్రంగా అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి.సీసాలు లారీలలో నుండి రోడ్డుపైన పడిపోవడం, పగిలిపోవడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రజలు నిత్యం ఆ భయంతోనే ఆ మార్గంలో ప్రయాణిస్తున్నారు.

మిగతా 2 లో..

## కార్తీక పౌర్ణమి పర్వ దినం పురస్కరించుకుని సంగారెడ్డి

# రామ్ మందిర్ లో దీపోత్సవం



మిగతా 2 లో..

# రాఘవపూర్ దేవాలయంలో కార్తీక శోభ..



4 లో..

# నిబంధనలకు విరుద్ధంగా సీసాల గోదాములు ?



(మొదటి పేజీ తరువాయి..)

మైనర్ పిల్లలతో పని చట్ట విరుద్ధం

సీసాల వేరు చేసే పనిలో చిన్నపిల్లలు కూడా పని చేస్తున్నారు. కుటుంబాలతో సహా గోదాముల్లోనే నివసిస్తూ రోజువారీ కూలీలుగా పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు అందుతున్నాయా అన్నది కూడా అనుమానాస్పదం. ఈ పరిస్థితులపై కార్మిక శాఖ, గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల డిమాండ్: చర్యలు తప్పనిసరి స్థానికులు చెబుతున్నారు ఎంత పెద్ద వ్యక్తుల గోదాములైనా, చట్టం అందరికీ సమానమే. అనుమతులు లేకుండా, రోడ్లపై సీసాలు పడేలా, చిన్నపిల్లలను పనికి పెట్టేలా కొనసాగించరాదు." ప్రజల ఆవేదన ప్రకారం, సంబంధిత శాఖల అధికారులు దాడులు జరిపి అనుమతుల పరిశీలన చేయాలి, రోడ్లపై వాహనాల పార్కింగ్‌కు నిబంధనలు విధించి, ప్రజల భద్రతను కాపాడే చర్యలు తీసుకోవాలి.

వ్యవసాయ భూములపై గోదాములు భూ మార్పిడి రికార్డులు ఎక్కడ?

మైనర్ కార్మికుల ఉపయోగం కార్మిక చట్ట ఉల్లంఘన!దరోడ్డుపై సీసాల ముక్కలతో ప్రమాదాలు

అధికారులు మౌనం రాజకీయ ప్రభావం అనుమానం




# కార్తీక పౌర్ణమి పర్వ దినం పురస్కరించుకుని సంగారెడ్డి రామ్ మందిర్ లో దీపోత్సవం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి రామ్ మందిర్ ఆలయ ఆవరణ లో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక దీపాలంకరణ చేశారు. ... ఆలయాన్ని సందర్శించి కార్తీక దీపాలు వెలిగించిన జగ్గారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక దీప కాంతులతో శోభాయమానంగా రామ్ మందిర్ కనిపించింది.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన అమీన్ పూర్





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సింగీతం గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహగారి ఆదేశాల మేరకు లబ్ధిదారుడు అయిన తుకారాం కు రూ 50,000 యాభై వేల రూపాయలు గల చెక్కును అందజేయడం జరిగింది ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నీరు పేదలకు వరం లాంటిదన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈయొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఫిక్ మియా రాజు కురుమ సింగీతం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూస పటేల్ రాములు కిష్టన్న అఫ్సర్ జాని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పూరి జగన్నాథ్ ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మల్లన్నబస్తిలోని మల్లిఖార్జున స్వామి ఆలయం , వైఎస్ఆర్ కాలనీలోని పూరి జగన్నాథ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.హనుమంత్ రెడ్డి, యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి పూరి జగన్నాథుడిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులతో కలిసి అన్నదాన వితరణ చేశారు. అనంతరం నిర్వాహకులు స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వినోద్, సురేష్, సాయి, భక్తులు పాల్గొన్నారు.



# కర్ణాటకలో కారు వ్యాన్ ఢీ.

## నలుగురు నారాయణఖేడ్ వాసులు మృతి

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా హల్లిఖేడ్, సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు, వ్యాన్ ఢీకొన్న ఘటనలో నలుగురు నారాయణఖేడ్, మండల్ జగన్నాథ్ పూర్ గ్రామ వాసులు ప్రాణాలు కోల్పోగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు వీరంతా గణగాపూర్‌లోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని తెలుస్తోంది. ఈ అనూహ్య దుర్ఘటనతో తీవ్ర విషాదం నెలకొంది. బొలెరో వాహనం వేగంగా వస్తు కారు ను ఎదురుగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్టు చెబుతున్నారు. కారు పూర్తిగా ధ్వంసమైనట్టు తెలుస్తోంది. మృతులు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ (40), రాచప్ప (45), కాశీనాథ్ (60), నాగరాజు (40) చెందినవారుగా గుర్తించారు. వీరంతా దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి.. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు వాపోతున్నారు. హల్లిఖేడ్ పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాలను వెలికి తీసి పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బిరిదర్ ప్రతాప్, ను సమీపంలోని బీదర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చనిపోయిన వారంతా కుటుంబ సభ్యులు, బంధువులే కావడంతో వారి స్వగ్రామంలో విషాదం నెలకొంది. ఈ సంఘటన తెలుసుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సోదరుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, బుధవారం ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు, ఆ తరువాత మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. బీదర్, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిరిదర్ ప్రతాప్, ను పరమర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన అమీన్ పూర్

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి గృహంలో రుశ్వంత్ రెడ్డి కన్నె స్వామి ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి రోజు అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది..అయ్యప్ప స్వామి మహా పడిపూజను అమీన్ పూర్ లో ఘనంగా నిర్వహించారు. భక్తి స్ఫూర్తితో అమిన్ పూర్ వీధులన్నీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగాయి. భజన బృందం పాడిన భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి దర్శనంతో ఆనందం పొందారు. ఆలయ ప్రాంగణం పుష్పాలతో దీపాలతో అలంకరించబడింది. భక్తులందరూ స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో గగనమంతా మార్మోగించారు..ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ... స్వామి శరణం అయ్యప్ప నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం అమీన్ పూర్ లో ఘనంగా మహా పడిపూజ నిర్వహించాం అని ఆయన తెలిపారు. భక్తి పర్వదినంగా మారిన అమీన్ పూర్ అయ్యప్ప నామ సంకీర్తనతో నిండిన అమీన్ పూర్ గ్రామం. అయ్యప్ప నామస్మరణ ఉత్సవం ఘనంగా జరిపిన అమీన్ పూర్ భక్తులు. అమీన్ పూర్ పట్టణ పరిధిలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అయ్యప్ప స్వామిని వేడుకున్నట్టు ఆయన తెలిపారు. పూజ అనంతరం ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది.



# మూడు దశాబ్దాలు విక్టర్ డేటా బేస్ ల ఆధిపత్య గీతం..

**పటాన్ చెరు మేజర్ న్యూస్**



రాబోయే మూడు దశాబ్దాలు వేక్టర్ డేటా బేస్ లకు చెందుతాయని, హైదరాబాద్ విశ్వవిద్యాలయం పూర్వ ప్రొఫెసర్ శ్రీ రాఘవేంద్రరావు సూచించారు అభివృద్ధి చెందుతున్న డేటా ప్రపంచంలో అనుగుణంగా ఉండటానికి గణితం పై పట్టు సాధించాలని ఆయన అన్నారు. మూడు దశాబ్దాల మార్గంలో విప్లవాత్మక మార్పులు, విక్టర్ డేటా బేస్లు డేటా నిర్వహణలో కొత్త దిశను చూపించాయి. ఆధునిక విక్టర్ డేటా బేస్లు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కు కీలక బేస్ గా మారాయి. పెద్ద డేటా సెట్లను వేగంగా ప్రాసెస్ చేసే సామర్థ్యం పెరిగింది అని అన్నారు. యూజర్ ప్రవర్తన ఆధారంగా తక్షణ ఫలితాలను అందించే వ్యవస్థలు విక్టర్ డేటా బేస్ లతో మరింత సమర్థంగా మారుతాయి ఆయన తెలిపారు.

# నూతనంగా నిర్మించిన శ్రీ వీరాంజనేయ స్వామిని దర్శించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని 8వ వార్డులో నూతనంగా నిర్మించిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని బుధవారం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్ దర్శించుకుని ,స్వామివారి ఆశీర్వాదాలను పొంది తీర్థప్రసాదాలను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం ఎంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించిందని, భక్తులకు ఆత్మశాంతి కలిగించే కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, 8వ వార్డు నాయకులు తుకారం, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ సాగర్, హనుమాన్లు, ఆలయ కమిటీ సభ్యులు నర్సింలు, రాజు, రాములు, కిరణ్, అంజయ్య, సాయిలు, శ్రీకాంత్, మల్లేశం, మాణిక్యం, నగ్రేషం తదితరులు పాల్గొన్నారు

# ఆలయ అభివృద్ధికి 2.05 కోట్లు రూపాయలు మంజూరు ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల పరిధిలోని బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం మరియు శ్రీ సంగమేశ్వర దేవాలయం ఆవరణలో గల సింగూర్ బాక్ వాటర్ శ్రీ సంగమేశ్వర దేవాలయం ప్రాంతంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన దేవాలయం శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయనికి ప్రతి ఏటా ఎంతో పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుంది ఆలయం అభివృద్ధి లో భాగంగా ఇక్కడ టూరిజం ఏర్పాటు చేయాలని ఒక కొత్త ఆలోచనలతో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి నల్ల పోచమ్మ వద్ద టూరిజం ఏర్పాటు చేయడంతో ఆలయ అభివృద్ధికి తోడ్పడిన వారమైతామని అలాగే మా ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వారికి ఇట్టి విషయం చెప్పగానే వెంటనే స్పందించి టూరిజం డెవలప్మెంట్ ద్వారా 2.05 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని దీనికిగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కి నారాయణఖే నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు బోరంచ టూరిజం డేవలప్మెంట్ ద్వారా సింగూర్ బ్యాక్ వాటర్ లో బోటింగ్ మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇంకా ముందు ముందుగా ఇంకా ఎక్కువ మొత్తంలో డబ్బులు అవసరమని మంత్రి కి ప్రపోజల్ ను పంపడం జరిగిందని ఇదే కాకుండా నియోజకవర్గంలోని మున్సిపల్ పట్టణానికి దగ్గరలో ఉన్న కమలాపురం చెరువు మరియు నల్లవాగు ప్రాజెక్టును టూరిజం డెవలప్మెంట్ కింద అభివృద్ధి చేయాలనీ ప్రపోజల్ ను మంత్రికి అందించడం జరిగిందని ఆ వాటి నిధులు కూడా తొందరలోనే మంజూరు అవుతాయని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఒక ప్రకటన రూపంలో తెలిపారు

## ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్



సంగారెడ్డి బైపాస్ రోడ్డులో బుధవారం ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మంచి నీరు ఆర్వో అందించాలని సేవా దృక్పథం తో నీరు అందించాలని తెలిపిన జగ్గారెడ్డి ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, ప్లాంట్ నిర్వాహకులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో కార్తీక శోభ..

న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :

కార్తీక పౌర్ణమి సందర్భంగా సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రాఘవపూర్ చౌరస్తా సమీపంలో ఉన్న శ్రీ పంచముఖ సరస్వతి దేవాలయంలో బుధవారం నాడు భక్తుల జనసందోహంతో కార్తీక శోభా కనిపించింది. ఈ ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. ముందుగా రాఘవపూర్ గ్రామసమీపంలోని మంజీర నదిలో భక్తులు స్నానాలు ఆచరించి దీపాలను భక్తులు నదిలో వదిలారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కాశీనాథ్ బాబా అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా ఈ ఆలయానికి తెలంగాణ ప్రజలే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని 320 మరియు 321 బూత్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాగంటి గోపీనాథ్ ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గంలో ఎర్రగడ్డ డివిజన్లోని అన్ని బూత్ లలో అనేక అభివృద్ధి పనులు చేశారని. మరల మీరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజార్టీతో గెలిపించి మీ బస్తీలను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జీలు స్థానిక నాయకులు మరియు నారాయణఖేడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## జూబ్లీహిల్స్ లో జిన్నారం, గడ్డపోతారం మున్సిపల్ నాయకుల ప్రచారం

జిన్నారం మేజర్ న్యూస్:




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల టిఆర్ఎస్ నాయకులు పాల్గొని మాగంటి సునీత కు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ భార్గవ్, పార్టీ అధ్యక్షుడు రాజేష్, యువజన విభాగం నాయకులు రామకృష్ణ ,శ్రీకాంత్ గౌడ్ , గణేష్ , నిఖిల్ గౌడ్ ,దేవేందర్ , శ్రీనివాస్ , నర్సింగ్ రావు , తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నీ మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్





నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమితులైన సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సుదర్శన్ రెడ్డి నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ మంత్రి జానా రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే, విఠల్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండగగా వీరభద్ర గుడిలో ప్రత్యేక పూజలు:



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలో కన్నుల పండగగావీరభద్ర గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు బుధవారం కొల్చారం మండలం కేంద్రంలోని పురాతన వీరభద్ర ఆలయంలో ప్రత్యేకత నిర్వహించారు ప్రతి సంవత్సరం ఘనంగా వీరభద్ర గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు మరియు ఆకాశ దీపం ఒక ప్రత్యేకత ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి స్వామివారి నీ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి భక్తుల మొక్కులు తీసుకుంటారు గత కొన్ని సంవత్సరాలుగా వీరభద్ర కమిటీ సభ్యులు ప్రతి కార్తీక పౌర్ణమి రోజున వీరభద్ర గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన వితరణ లు నిర్వహిస్తారు అంతే కాకుండా పూజ అనంతరం లక్ష దీపాలతో అలంకరించి బాణాసంచా కాల్చి ప్రత్యేకతను చాటుకుంటారు ప్రతి సంవత్సరం ఒక్కో విధంగా స్వామివారిని అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ శక్తి వీరస్వామివారికి పూజలు చేసి స్వామివారి కృపకు పాత్రులు అవుతారు ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామ భక్తులు ప్రజలుమరియు వీరభద్ర స్వామి కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గృహాల్లో వైభావంగా కార్తీక పూజలు

**పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్**





పెద్దశంకరంపేట మండలంలో కార్తీక మాసంలో పవిత్రంగా బావించే కార్తీక పౌర్ణమి వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం పెద్దశంకరంపేట పట్టణంలో మహిళలు ఇళ్లల్లో తులసీమొక్కలకు, ఉసిరిచెట్లకు పూజలు నిర్వహించి వత్తుల హోమం చేశారు. పెద్దశంకరంపేటలోని రేణుకా ఆలయం, గురుపాదగుట్ట, భవానీమాత, విఠలేశ్వర, వేణుగోపాలస్వామి, గాయత్రీమాత ఆలయాల్లో దీపాలంకరణ చేశారు. తులసీ, ఉసిరిచెట్ల వద్ద లక్ష ఒత్తులు వెలిగించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వేదబ్రాహ్మణుల పండితుల మంత్రోశ్చరణల మధ్య ఉసిరిచెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో, గొట్టిముక్కుల రాజులగుట్టపై వెలసిన శివలింగం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు..

# మాక్కూడా ఫ్రీ బస్ సేన?

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.....**



మండల కేంద్రమైన కొల్చారం లోని ఎస్సి రిజర్వేషన్ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు ఇంతకుముందు వివిధ పోటీలకు వెళ్లేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి టీచర్ల సంరక్షణలో జాగ్రత్తగా తీసుకువెళ్లి తీసుకువచ్చేవారు ఇటీవల ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో అందరికీ మహాలక్ష్మి ఫ్రీ బస్సు వెళ్లే పరిస్థితి నెలకొన్నది విద్యార్థులు కూడా ఫ్రీ బస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు రావడంతో ఒకేసారి 100 మంది విద్యార్థులు రావడంతో బస్సులు సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందిగా గురి అవుతున్నారు 25 మందికి ఒక టీచర్ చొప్పున తరలిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సత్యవతి తెలిపారు దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు ఇటీవల రాష్ట్రంలో అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి అందరిలాగా మహాలక్ష్మి పథకంలో కాకుండా మెదక్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు విద్యార్థులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తన్నీరు సత్యనారాయణకు ఘన నివాళ్ళు



**మునిపల్లి మేజర్ న్యూస్:**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం మాజీ ఎంపీపీ శైలజ శివశంకర్, వైస్ ఎంపీపీ బాబా పటేల్, మాజీ సర్పంచులు విశ్వనాథం, రమేష్, ప్రభు, శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ లోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో తన్నీరు సత్యనారాయణచిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తన్నీరు సత్యనారాయణకు ఘన నివాళ్ళు

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా బుధవారం న్యాల్కల్ మాజీ జడ్పిటిసి స్వప్న భాస్కర్, న్యాల్కల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, నాయకులు హైదరాబాద్ లోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు వీరమణి రాజుకుమార్, కవిత చంద్రశేఖర్, మండల నాయకులు ప్రవీణ్, రాజేందర్ రెడ్డి, కిష్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి శ్యామల జన్మదిన వేడుకలు...శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర నాయకులు డప్పు రాజు...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల జన్మదిన సందర్భంగా, సంగారెడ్డి జిల్లా నాయకులు డప్పు రాజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవ మార్గంలో దూసుకుపోతున్న వైయస్సార్సీపి శ్యామల బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అభిమానులు తరలివెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటరెడ్డి నాయకులు అభిమానులు పాల్గొన్నారు



# బరువు తగ్గడం చాలా ఈజీ



త్వరగా బరువు తగ్గడానికి ఆహారంలో చేర్చుకోగల కొన్ని పదార్థాలు ఉన్నాయి. అదేవిధంగా దోసకాయ తినడం కూడా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే బరువు తగ్గడానికి.. మీరు దోసకాయ తినడానికి సరైన సమయం, మార్గం తెలుసుకోవాలి. బరువు తగ్గడానికి దోసకాయను ఎలా తినాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..? నేటి ఆధునిక జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా బరువు తగ్గడం, బెల్లీ ఫ్యాట్ తగ్గించడం చాలా మందికి పెద్ద సవాలుగా మారింది. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం.. దోసకాయ బరువు తగ్గడానికి సహాయపడే అద్భుతమైన ఆహారం. దోసకాయను ఆహారంలో చేర్చుకోవడం చాలా సులభం. అంతేకాక ఇది బొడ్డు కొవ్వును తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. అయితే చాలామందికి దోసకాయను భోజనానికి ముందు తినాలా, తర్వాత తినాలా లేదా ఉదయం తినాలా అనే సందేహం ఉంది. దీనిపై నిపుణుల అభిప్రాయాలు ఇక్కడ తెలుసుకుందాం.

దోసకాయలో దాగి ఉన్న అద్భుతాలు

దోసకాయల్లో 95శాతం వరకు నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేటెడ్ ఉంచుతుంది. దీంతో పాటు ఇందులో విటమిన్ కె, పొటాషియం, మెగ్నీషియం, అలాగే ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కుకుర్బిటాసిన్ వంటి సమ్మేళనాలు ఇందులో ఉండి, శోథ నిరోధక లక్షణాలకు సహాయపడతాయి.

భోజనానికి ముందా? తర్వాత..?

బరువు తగ్గాలనుకునే వారికి పోషకాహార నిపుణులు తరచుగా దోసకాయను ఆహారంలో చేర్చుకోమని సిఫార్సు చేస్తారు. దోసకాయ తినడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఇందులో నీరు, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల భోజన సమయంలో తక్కువ కేలరీలను తీసుకుంటారు. బరువు నియంత్రణకు ఇది చాలా మంచి అలవాటు. భోజనం తర్వాత దోసకాయ తినడం ప్యాలెట్ క్లెన్సర్‌గా పనిచేస్తుంది. ఇది ఆమ్లతను తగ్గిస్తుంది. ఇందులో ఫైబర్ ఉండటం వల్ల ఉబ్బరం లేదా గ్యాస్‌కు కారణం కాదు.

ఉదయం రాత్రి ఎప్పుడు మేలు?

దోసకాయను ఎప్పుడు తిన్నా ప్రయోజనమే ఉన్నప్పటికీ, కొన్ని సమయాల్లో ఎక్కువ లాభాలు ఉంటాయి:ఉదయం తినడం: రాత్రి నిద్ర తర్వాత శరీరం నీటిని కోల్పోతుంది. ఉదయం దోసకాయ తినడం వల్ల శరీరం వెంటనే హైడ్రేట్ అవుతుంది. ఇది రోజును శక్తివంతంగా ప్రారంభించడానికి సహాయపడు తుంది.రాత్రిపూట తినడం: రాత్రి దోసకాయ తినడం తేలికైన, తక్కువ కేలరీల చిరుతిండి. ఇందులో జీర్ణక్రియ సులభంగా ఉంటుంది. యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడేవారికి ఇది కడుపుకు సున్నితంగా ఉండి, ఆమ్లత్వ సమస్యలను తగ్గిస్తుంది.

ఎంత తినాలి..? దోసకాయ ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ అధికంగా తినడం మంచిది కాదు. రోజూ 1 నుండి 2 మీడియం సైజు దోసకాయలు తినడం సురక్షితమైనదిగా చెబుతారు. బరువు తగ్గడానికి పగటిపూట దీన్ని సలాడ్‌లు, స్మూతీలు లేదా స్నాక్‌గా తీసుకోవచ్చు. దోసకాయను సరైన సమయంలో ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గడంలో మీరు మెరుగైన ఫలితాలు చూడవచ్చు.

## యాపిల్ గింజలు విషంతో సమానం

రోజూ ఒక యాపిల్ తింటే పలు రోగాలను దూరం చేసుకోవచ్చునని డాక్టర్లు చెబుతుంటారు. వారు చెప్పినట్లే ఈ పండులో బోలెడు పోషకాలు ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరాన్ని పలు వ్యాధుల నుండి దూరంగా ఉంచుతాయి. ఈ సంగతి పక్కన పెడితే మనలో చాలామంది గింజలు తీసేసి యాపిల్‌ను తింటుంటారు. అయితే కొందరు మాత్రం గింజలు కూడా తినేస్తుంటారు. అయితే ఇలా తినడం వల్ల పలు సమస్యలు తలెత్తుతాయట. దీనికి సంబంధించి యాపిల్ విత్తనాలపై ఇటీవల జరిపిన శాస్త్రీయ పరిశోధనలో షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి.యాపిల్ గింజల్లో అమిగ్డాలిన్ అనే విష సమ్మేళనం ఉంటుంది. వీటిని తిన్నా, నమిలిలా అమిగ్డాలిన్ హైడ్రోజన్ సైనైడ్‌గా మారుతుంది. ఇది శరీరానికి చాలా హానికరం. అందుకే పెద్ద మొత్తంలో యాపిల్ గింజలను తీసుకోకూడదంటున్నారు పరిశోధకులు.అమిగ్డాలిన్ సాధారణంగా రోసేసి కుటుంబానికి చెందిన పండ్ల విత్తనాలలో అధిక మొత్తంలో ఉంటుంది. ఆపిల్, బాదం, ఆప్రికాట్లు, పీచెస్, చెర్రీస్ తదితర పండ్లలో ఇది ఎక్కువగా ఉంటుంది. దీనిని విషంగా పరిగణిస్తారు.ఇది శరీరంలోని కణాలకు ఆక్సిజన్ చేరకుండా చేస్తుంది. చిన్న మొత్తంలో సైనైడ్ శరీరానికి స్వల్పకాలిక తేలికపాటి నష్టాన్ని కలిగిస్తుంది. ఇందులో తలనొప్పి, గందరగోళం, అలసట, నీరసం తదితర సమస్యలు తలెత్తుతాయి. ఇక శరీరంలో సైనైడ్ ఎక్కువగా ఉంటే అధిక రక్తపోటు, స్ట్రోక్స్, మూర్ఛ వంటి తీవ్రమైన సమస్యలు కలుగుతాయి. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి మరణం కూడా సంభవించవచ్చు. అమిగ్డాలిన్ పరిమాణం యాపిల్ రకాన్ని బట్టి ఉంటుంది

## లేచిన వెంటనే తలనొప్పి వస్తోందా

తలనొప్పి అనేది ఒక సాధారణ సమస్య. కొందరికి ఉదయం లేవగానే ఈ సమస్య మొదలవుతుంది. దీనిని ఎదుర్కోవటానికి, ప్రజలు తరచుగా మందులు తీసుకుంటారు. అయితే ఈ సమస్య ఎందుకు వస్తుందో తెలుసా? మీరు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన వెంటనే తలనొప్పి సమస్యతో పోరాడుతుంటే, మీరు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. నిద్రలేవగానే తలనొప్పి ఎందుకు వస్తుందో ముందుగా తెలుసుకుందాం.నిద్ర, తలనొప్పి మధ్య సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం. నిద్రలేమి తలనొప్పికి కారణమైనట్లే, ఎక్కువ నిద్రపోవడం కూడా తలనొప్పికి కారణమవుతుంది. తలనొప్పి, నిద్ర సమస్యలు ముడిపడి ఉన్నాయి. నిద్ర లేకపోవడం వల్ల కూడా మీకు తీవ్రమైన తలనొప్పి రావచ్చు. ఒత్తిడి కూడా తలనొప్పికి కారణమవుతుంది. ఇది నిద్రను కష్టతరం చేస్తుంది. ఇది మరింత తలనొప్పికి దారితీస్తుందని వైద్యులు చెబుతున్నారు.శరీరానికి అవసరమైన నిద్ర లేకపోవడం మెదడు కణాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. క్రమంగా జ్ఞాపకశక్తి బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఆలోచించే, అర్థం చేసుకునే సామర్థ్యం కూడా క్షీణించడం ప్రారంభమవుతుంది. మానసిక ఆరోగ్యం కూడా క్షీణిస్తుంది.దేశంలో వివిధ రకాల మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. మద్యం ప్రియులు తమకు నచ్చిన బ్రాండ్ తీసుకుని సేవిస్తుంటారు. అయితే కొంతమంది ప్రత్యేకంగా మద్యం తాగడానికి గోవాకు వెళ్తుంటారు. నిజానికి ఇతర రాష్ట్రాలతో పోలిస్తే గోవాలో మద్యం ధర చాలా తక్కువ.రోజంతా తగినంత నీరు తాగడానికి ప్రయత్నించండి.

## షేక్ పేట్ డివిజన్ లో సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బయల్దేరిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



హైదరాబాద్ పట్టణంలోనీ జిహెచ్ఎంసి పరిధిలోని జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం షేక్ పేట్ డివిజన్ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షో మరియు పబ్లిక్ మీటింగ్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా విచ్చేయుచున్న సందర్భంగా షేక్ పేట్ డివిజన్ ఇంచార్జులు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున రోడ్ షో కార్యక్రమానికి బయల్దేరడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్ల అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్ల, దాది గూడెం, రామ్ నగర్ కాలనీలకు చెందిన 20 జంటలు సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఉట్ల, జిన్నారం ,దాదిగూడెం, సోలక్పల్లి ,మంగంపేట అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి వేల గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు శివరాజ్, ఆంజనేయులు, స్థానిక నాయకులు వెంకట్రాంరెడ్డి , గోవిందరాజు, గ్రామ పెద్దలు జాంగిర్ రెడ్డి, గ్రామస్తులు, వీరయ్య , శ్రీనివాస్, యాదగిరి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేట పార్వతీశ్వరాలయంలో కోటి దీపోత్సవం

**అందోల్ మేజర్ న్యూస్:**

కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి స్థానిక పార్వతీశ్వరాలయం లో కోటి దీపోత్సవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రవిప్రకాష్, సత్యవ్రత్, రాజేందర్, గున్నాల రమేష్, వీర్సంగప్ప అరవింద్, శివ శంకు మరియు మహిళ సభ్యులు పాల్గొన్నారు.

# కలబందను చీప్‌గా చూడొద్దు..



- ఊహకందని

## లాభాలున్నాయ్ మరీ!

కలబంద ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కలబందను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయం చేయడంలో ఔషధంలా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. ముఖ్యంగా కలబందతో అనేక చర్మ, జుట్టు సమస్యలను పరిష్కరించవచ్చు.కలబంద ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కలబందను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు నయం చేయడంలో ఔషధంలా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది.ముఖ్యంగా కలబందతో అనేక చర్మ, జుట్టు సమస్యలను పరిష్కరించవచ్చు. అందుకే చాలా మంది మంచి చర్మం, జుట్టు కోసం కలబందను ఉపయోగిస్తారు. అయితే, కలబంద జుట్టు, చర్మానికి మాత్రమే కాకుండా శరీరానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. కలబందను తీసుకోవడం వల్ల అనేక వ్యాధులు నయమవుతాయి. మధుమేహంతో బాధపడేవారు కలబందను తీసుకోవడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది.ముఖం మీద మొటిమలు తగ్గడానికి, కలబంద ఫేస్ ప్యాక్ వేసుకోవచచు. ఇది మొటిమల సమస్యను సమర్థవంతంగా తొలగిస్తుంది. కలబందతో పసుపు కలిపి ఫేస్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు.కలబందలో పెద్ద మొత్తంలో పాలిసాకరైడ్లు ఉంటాయి. ఇవి సంక్లిష్ట చక్కెరలు. అంతేకాకుండా కలబంద రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది.

# కారు మైలేజీ తగ్గుతోందా?

## ఇలా చేశారంటే మంచి మైలేజ్.. అద్భుతమైన ట్రిక్స్!



ఈ రోజుల్లో పెట్రోల్, డీజిల్ కాకుండా ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను కూడా ఎంచుకుంటున్నారు. ప్రజలు %జుఎ%లను ఆశ్రయిస్తున్నారు. చాలా మంది ఇప్పటికీ పెట్రోల్, డీజిల్ వాహనాలపై ఆధారపడి ఉన్నారు. చాలా సార్లు వాహనాలకు ఎక్కువ ఇంధనం అవసరం కావడం ప్రారంభమై మైలేజ్ తగ్గడం తరచుగా కనిపిస్తుంది. వాహనాలు ఎందుకు ఎక్కువ పెట్రోల్, డీజిల్‌ను వినియోగిస్తాయో, తక్కువ మైలేజీని ఇస్తాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం.

ఈ రోజుల్లో పెట్రోల్, డీజిల్ కాకుండా ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను కూడా ఎంచుకుంటున్నారు. ప్రజలు  లను ఆశ్రయిస్తున్నారు. చాలా మంది ఇప్పటికీ పెట్రోల్, డీజిల్ వాహనాలపై ఆధారపడి ఉన్నారు. చాలా సార్లు వాహనాలకు ఎక్కువ ఇంధనం అవసరం కావడం ప్రారంభమై మైలేజ్ తగ్గడం తరచుగా కనిపిస్తుంది. వాహనాలు ఎందుకు ఎక్కువ పెట్రోల్, డీజిల్‌ను వినియోగిస్తాయో, తక్కువ మైలేజీని ఇస్తాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.  అవేంటో తెలుసుకుందాం.

పాత ఇంజిన్: మీ వాహనం ఇంజిన్ పాతదైతే, దాని మైలేజ్ తక్కువగా ఉండవచ్చు. కొన్నిసార్లు పాత ఇంజిన్లలో కూడా సమస్యలు వస్తాయి. దీనితో పాటు పిస్టన్, రింగులు, సిలిండర్ అరిగిపోవడం వల్ల కూడా మైలేజ్ తగ్గుతుంది. ఇంజిన్ నిర్వహణ చాలా ముఖ్యం, దానిని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి.నాణ్యత లేని ఇంధనం: మీరు నాణ్యత లేని ఇంధనం ఉపయోగిస్తే అది మైలేజీని కూడా ప్రభావితం చేస్తుంది. అందువల్ల మీరు ఆయిల్ నింపినప్పుడల్లా, దాని నాణ్యత బాగుందని నిర్ధారించుకోండి. తద్వారా ఇంజిన్ కూడా ప్రయోజనం పొందుతుంది.

డ్రైవింగ్ అలవాట్లు: మీరు అధిక వేగంతో డ్రైవ్ చేస్తే అది ఇంజిన్‌పై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఇంజిన్‌కు ఎక్కువ ఇంధనం అవసరమవుతుంది. మైలేజ్ తగ్గుతుంది. ఇది కాకుండా మీరు పదే పదే బ్రేకులు వేస్తే లేదా వేగాన్ని తగ్గించి పదే పదే వేగాన్ని పెంచితే, అది మైలేజీపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

# ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే



కాలానుగుణ వ్యాధుల నుండి రక్షించుకోవడానికి మీ రోగనిరోధక శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యం. జీవనశైలి మార్పులు, ఆరోగ్యకరమైన ఆహారం మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అయితే.. ఇమ్యూనిటీ పవర్ పెరగాలంటే ఏం తినాలి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. లాంటి వివరాలను ఈ కథనంలో తెలుసుకుందాం.నేటి వేగవంతమైన, ఒత్తిడితో కూడిన జీవితంలో బలమైన రోగనిరోధక శక్తిని నిర్వహించడం చాలా ముఖ్యం. మారుతున్న వాతావరణం, కాలుష్యం, అనారోగ్యకరమైన ఆహారాలు, నిద్ర లేకపోవడం మానసిక ఒత్తిడి మన రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయి.. దీనివల్ల ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశం మరింత పెరుగుతుంది. రోగనిరోధక శక్తి అనేది వైరస్‌లు, బ్యాక్టీరియా, ఇతర వ్యాధికారకాల నుండి మనల్ని రక్షించే శరీర సహజ కవచం. అది బలహీనపడితే, అది జలుబు, జ్వరాలు, అలెర్జీలు, తీవ్రమైన అనారోగ్యాల ప్రమాదాన్ని పెంచుతుంది. అదృష్టవశాత్తూ, మన జీవనశైలి, ఆహారంలో సరళమైన మార్పులతో, మందులు లేకుండా మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవచ్చు. నిద్ర అన్నింటికంటే ముందు, తగినంత నిద్ర చాలా ముఖ్యం. రోజూ ఏడు నుండి ఎనిమిది గంటల గాఢ నిద్ర శరీరంలోని టి-కణాలను ఉత్తేజపరుస్తుంది.. అలాగే.. ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతుంది. యోగా  ప్రాణాయామం సాధన చేయడం వల్ల ఊపిరితిత్తులు బలపడతాయి.. ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి. సమతుల్య ఆహారం రోగనిరోధక శక్తికి పునాది.శరీర రక్షణను బలోపేతం చేయడానికి మీ ఆహారంలో తృణధాన్యాలు, కాలానుగుణ పండ్లు, ఆకుపచ్చ కూరగాయలు, పప్పుధాన్యాలు, మంచి కొవ్వులను చేర్చుకోండి..ఆమ్లా, నారింజ, నిమ్మ, జామ వంటి విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తీసుకోవడం వల్ల తెల్ల రక్త కణాలు సక్రియం అవుతాయి.ప్రతిరోజూ 15-20 నిమిషాలు సూర్యరశ్మిలో ఉండటం వల్ల విటమిన్ డి లభిస్తుంది.గుమ్మడికాయ గింజలు, వేరుశెనగలు, నువ్వులు వంటి జింక్ అధికంగా ఉండే ఆహారాలు శరీరాన్ని ఇన్ఫెక్షన్ నుండి రక్షించడంలో సహాయపడతాయి.ఉసిరి  వెల్లుల్లి తినండి: రెండూ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. పసుపులోని కర్కుమిన్ రోగనిరోధక కణాలను సక్రియం చేస్తుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ బ్యాక్టీరియా.. వైరస్ల నుండి రక్షణను అందిస్తుంది. అల్లం శరీరంలో మంటను తగ్గిస్తుంది. పసుపు ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది.పెరుగు  పులియబెట్టిన ఆహారాలు వంటి ప్రోబయోటిక్స్ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది రోగనిరోధక శక్తికి మొదటి రక్షణగా పరిగణించబడుతుంది. గ్రీన్ టీలోని కాటెచిన్లు వైరస్లను నిష్క్రియం చేయడంలో సహాయపడతాయి.వ్యాయామం ధ్యానం చేయండి:గిలోయ్ అశ్వగంధ వంటి ఆయుర్వేద మందులు కూడా రోగనిరోధక శక్తిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా ఉంటాయి. తేలికపాటి వ్యాయామం, పుష్కలంగా నీరు త్రాగడం, ధూమపానం, మద్యపానాన్ని నివారించడం, ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించడం వంటివి సహజంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి.

# సంపూర్ణ ఆరోగ్యంతో ఏదైనా సాధించగలం



**చేర్యాల మేజర్ న్యూస్**

మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో చేర్యాల మండల కేంద్రంలో వెంకటసాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వారు బుధవారం చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వెంకటసాయి హస్పాటల్ వైద్యులు సీహెచ్ శ్రీనివాస్- దీపాంజలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఎముకల, చర్మ తదితర వైద్యం శిబిరానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ మేరకు వైద్యులు యం. శ్రీనివాస్ ఎంబిబిఎస్ ఎమ్మెస్ ఆర్తో, వైద్యులు ఎల్ సుష్మిత ఎంబిబిఎస్,ఎండి, డివిఎల్ చర్మవైద్య నిపుణులు బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో భాగంగా రూ, 3500 వందల బియండి టెస్ట్ తో పాటు, షుగర్, బిపి టెస్టులు ఉచితంగా చేశారు. సుమారు 328 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రీనివాస్-దీపాంజలి మాట్లాడుతూ.. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ముందస్తుగా రోగనిర్ధారణ జరగడంతోపాటు జాగ్రత్తల గురించి వైద్యులు అవగాహన కల్పించారు. అవసరమైన వారికి సర్జరీలు,అన్ని రకాల ఇన్సూరెన్స్ పాలసీలు, ఆరోగ్యశ్రీలో చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అలానే ఆరోగ్యం విషయంలో శరీరంలోని అన్ని భాగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని సూచించారు. వెంకటసాయి హాస్పిటల్ తరఫున కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సేవే భాగ్యం అని నమ్ముతూ వెంకటసాయి హాస్పత్రి వైద్య సేవలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వెంకటసాయి హాస్పటలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి......

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

ఈ నెల 7 న జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ సిద్ధిపేట వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సెట్విన్ కార్యాలయంలో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి నీల రాఘవేందర్ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.ప్రముఖ ప్రైవేట్ కంపెనీ అపోలో ఫార్మసీ లిమిటెడ్ హైదరాబాద్ నందు వివిధ రకాల ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు.పదవతరగతి/ ఇంటర్/ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు 10,000 నుండి 20,000 వేల వేతనం ఉంటుందన్నారు ఈ నెల 7 న 11.00 గంటలకు హాజరు కావాలని తెలిపారు.పూర్తి వివరాలకు 8247656356 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి

**సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:**



పౌల్ట్రీ ఫామ్ లో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన రూరల్ మండల పరిధిలోని మాచాపూర్ గ్రామ శివారులో చోటు చేసుకుంది. రూరల్ ఏఎస్ఐ కిష్టయ్య తెలిపిన వివరాల ప్రకారం.... దుబ్బాక మండలం బలవంతపూర్ గ్రామానికి చెందిన జంగిటి రాజు(33) పది రోజుల క్రితం సీతారాం పల్లి గ్రామానికి చెందిన పడిగె నరసయ్య కు చెందిన పౌల్ట్రీ ఫామ్ ను లీజుకు తీసుకున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి కోడి పిల్లలను ఫామ్ లో దింపి, తిరిగి బుధవారం ఉదయం ఆ కోడి పిల్లలకు దానతో పాటు, నీళ్లు పెట్టడానికి పౌల్ట్రీ వద్దకు వెళ్లాడు. ఎంతసేపటికి రాకపోవడం తో అతని భార్య సౌందర్య ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి అక్కడికి వెళ్లి చూడగా, పౌల్ట్రీ ఫాం వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద రాజు పడిపోయి ఉండడాన్ని సౌందర్య గమనించి, అతడిని లాగేందుకు ప్రయత్నించగా ఆమెకు సైతం కరెంట్ షాక్ కొట్టింది. గమనించిన స్థానికులు రాజు మృతదేహాన్ని పక్కకు లాగారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు.....

**మద్దూర్/దూళ్మిట్ట,మెజర్ న్యూస్...**



దూళ్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామంలో గల శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయానికి కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు శివప్ప వైదిక నిర్వహణలో తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. కార్తిక మాసం పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

## రామాలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూర్ మండల కేంద్రంలోని రామాలయంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు పానుగంటి తిరుపతయ్య వైదిక నిర్వహణలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలో శివునికి అభిషేకాలు మంత్రపుష్యము శివునికి మారేడు దళాలతో శివునికి సీతారామచంద్ర స్వామికి అభిషేకము అర్చనలు, నిర్వహించారు. సాయంత్రం లక్ష దీపారాధన, ఆకాశదీపం వెలిగించుట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్రావుపేటలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**తొగుట:**

కార్తీక పౌర్ణమి సందర్భంగా వెంకట్రావుపేట లోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ మహిళా కమిటీ చైర్మన్ రాయారావు అరుణ-రఘుపతి రావు గార్ల ఆధ్వర్యంలో, ఆలయ అర్చకులు శ్రీ రామకృష్ణా చార్యుల నేతృత్వంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం జరిగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువ జామున పెద్ద ఎత్తున భక్తులు దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.. మధ్యాహ్నం జరిగిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులు గా హాజరైన టి కృష్ణ - వెంకటలక్ష్మి గార్లను మహిళా కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

## మృతుల కుటుంబాలకు శ్రద్ధాంజలి

**రేగోడు మేజర్ న్యూస్:**

కార్తీక మాసం పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్రం లోని దత్తాత్రేయ ఆలయానికి దర్శించుకుని వస్తుండగా తిరుగు ప్రాణంలో మృత్యుకు గురైన వారి కుటుంబాలకు రేగోడు మండలంలోని పోచారం గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెవుల బాలయ్య ప్రగాఢ సానుభూతి బుధవారం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ పోచారం గ్రామానికి చెందిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి బంధువు తో పాటు అదే గ్రామానికి చెందిన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని జుజాల్పూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు అదే జిల్లాలోని ఎల్గోయి గ్రామానికి గ్రామానికి చెందిన వ్యక్తి కారు బొలెరో యాక్సిడెంట్ కు గురై మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబాలకు ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు.

## సత్యనిష్ట నెలకొనాలని సత్యనారాయణస్వామి వ్రతం

**చేర్యాల మేజర్ న్యూస్..**

చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, అష్టలక్ష్మి పూజాలో విశేషమైన భక్తజనం మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు.కార్తీక మాసం పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చన,కలశ స్థాపన, గణపతి పూజ, శ్రీ రమాసమేతా సత్యనారాయణ స్వామి వ్రతం, నవ విధాభిషేకం, నవగ్రహ పూజలు, అష్టదిక్పాలక పూజలు, పంచలోకపాలక పూజలు, వేదమంత్రోచ్ఛరణాల మధ్య దేశపతి రామచద్రం శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 41 మంది జంటలు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ.సమాజంలో సత్యనిష్ట నెలకొనాలని సత్యనారాయణస్వామి సామూహిక వ్రతం చేపట్టినట్లు తెలిపారు. వేద మంత్రోచ్ఛణల%స్త్ర% మధ్య సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, శ్రీ తులసి దామోదర కళ్యాణం తోపాటు సహస్ర దీపోత్సవం నిర్వహించగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజ కార్యక్రమాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్ద ప్రసాదలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు.

